# ఫలించిన ప్రేమ



◆ రచన : ఎస్. ఆర్. నందిని ◆

"వండ్రఫుల్ ... మార్వలెస్ ... వెరీ స్వీట్"

అని ఎగిరి గంతేసింది ప్రేమగా పిలవబడే ప్రేమలత.

ఆ స్పెషల్ రూమ్, ఆ బెడ్ షీటూ, ఆ టేబుల్ ఫాసూ, టేబుల్ లైటూ చూస్తుంటే ఆమె 'ది గ్రేట్ రిఛ్ ఫెలో' కూతురని అట్టే తెలిసిపోతుంది.

ఆ బస్తీ లోనే పేరు మోసిన ధనికుడు రాజారాఘవరావుగారి ఏకైక కూతురు మన కథానాయకి ప్రేమలత! వయస్సు పద్దెనిమిదేళ్ళు!

మోములో అందం లేకున్నా చిరునవ్వుంది సినీ తారల్లా ఫోజు లివ్వగలిగే శక్తీ ఉంది. ఒళ్ళు బంగారు ఛాయలో లేకపోయినా ఒంటినిండా బెస్ట్ కలర్ మ్యాచ్ బంగారు రంగు సారీ ధరించింది. మెళ్ళో రవ్వల నెక్లెస్... తల్లో గులాబి పూలు...అబ్బబ్బ! సహజ సౌందర్యం, పది శాతమైనా లేకపోయినా కృత్రిమ సౌందర్యం నూరు శాతముంది. ఆమె కాళ్ళకి హైహీలు చెప్పులున్నా ఎటు వెళ్ళినా కారులోనే వెళుతుంది. అందుకే— కాలేజీ కుర్రాళ్ళంతా 'ప్రేమ'ని ప్రేమించడానికి పోటీపడతారు. కానీ—అందరి చెంపల మీద హైహీలు చెప్పుల గుర్తులు వేసింది తప్పితే తను ప్రేమ గుర్తులు వేయలేదు.

అలాంటి ప్రేమలత ఈరోజు "వండ్రఫుల్, మార్వలెస్, వెరీ స్వీట్" అనుకుంటూ పదే పదే బెడ్ షీట్ లోని స్పాంజి దిండుని నలుపుతూ తేలిపోతుందంటే ఏదో ప్రత్యేకత ఉందనుకున్నారంతా.

అంతకంటే ఐదు నిమిషాల ముందే పోస్టు మ్యాన్ ఇచ్చి వెళ్ళిన లేఖ ప్రభావమే ఇదంత. ఆ లేఖ ప్రఖ్యాత రేడియో గాయకుడు కిశోర్ రాసింది. ఉత్తరం చదివినా కొద్దీ కొత్త, కొత్త ఊహలు మెదుల్తున్నాయి ప్రేమలతా దేవి సున్నిత హృదయంలో. మళ్ళా ఉత్తరం చదవాలనిపించి మడత విప్పింది.

ప్రియాతి ప్రియమైన 'ప్రేమకు'

కలం ప్రేమికుడు సూర్యం...

ప్రేమా! నీ లేఖ అందింది. నువ్వంటే నాకెంతో అభిమానం. నీ రస హృదయానికి నా జోహార్లు. ప్రేమా! నీవు నన్ను ప్రేమిస్తున్నావని, నన్ను తప్ప వేరెవ్వరినీ వివాహమాడ దల్చుకోలేదని తెలిసి చాలా సంతోషించాను! ఇక—వరకట్నాల విషయమంటావా? నాకూ ఆదర్శాలంటూ కొన్ని

(తరువాయి 77వ పేజీలో)

(26వ పేజీ తరువాయి)
ఉన్నాయి! వరకట్నమంటే నాకూ అసహ్యమే! ఈ విషయంమీద మన భావాలొకటైనందుకు ఆనందం! వరకట్న నిషేధానికి జరుగుతున్న ఉద్యమానికి నీవు నాయకురాలివైనందుకు నా కృతజ్ఞతలు!

నిన్నోసారి ముఖాముఖీగా కల్సుకొని మాట్లాడాలని వాంఛిస్తున్నా!

అందుకని—ఓసారి రేడియో స్టేశనుకి వచ్చేయ్!

ఇట్లు,
నీకోసం...సూర్యం!

ఉత్తరాన్ని నాల్గు సార్లు ముద్దు పెట్టుకొంది ప్రేమ. ఊహల్లోకి తేలిపోతూనే గతం లోకి తొంగి చూసిందోసారి,

తన ఎం.ఏ. ఆ నాటితో పూర్తయింది! ఆ రోజు హాపీగా ఫీలవుతూ రేడియో ఆన్ చేసింది. మొదటి సారిగా రేడియోలో ప్రఖ్యాత గాయకుడు సూర్యం పాట విని పరవశంలో తేలిపోయింది ప్రేమ.

"ఆ గానం...ఆ కంఠం...ఓ మధురం" అని ఒళ్ళు మరచిపోయింది. అప్పుడే సూర్యం ప్రేమకి అభిమాన గాయకుడై పోయాడు. వెంటనే తన కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రశంసలు, అభినందన లందజేస్తూ సూర్యంకి ఉత్తరం రాసింది ప్రేమ.

ప్రేమ రాసిన ఉత్తరం చదివి తనపట్ల చూపిన అభిమానానికి ముగ్ధుడై గౌరవంగా 'థాంక్స్' చెబుతూ తిరుగు ఉత్తరం రాశాడు రేడియో గాయకుడు సూర్యం.

ఉత్తరాల మధ్య వారి స్నేహం పెరిగిపోయింది. కలం ప్రేమికులుగా మారిపోయారు. ఒకరి ఫోటో లొకరు పంపించుకొన్నారు. ఒకర్నొకరు వివాహ మాడాలని కలలు గన్నారు.

గతం కరిగిపోయేసరికి ప్రేమ కలం తీసుకొని సూర్యంకి ఉత్తరం రాసింది.

డియర్ సూర్యం!

నిన్ను చూడాలని నేనూ పదేపదే అనుకుంటున్నా! కాస్త ఆలస్యం జరిగింది! ఎలాగైతేనేం? ఈ రోజే నిన్ను కల్సుకోవటానికి బయలుదేరి వస్తున్నా! నీవు తోడుగా ఉంటే నా జీవితమే ఒక మధుర గానంగా నిలిచిపోతుంది! అందుకే, నిన్ను పెళ్ళి చేసుకోవాలని...పోనీలే! అవన్నీ తర్వాత మాట్లాడుకోవచ్చు! తినబోతూ రుచెందుకు?

రేపు ఉదయమే బయలుదేరి వస్తున్నా,

ఇట్లు,
'నీ ప్రేమకోసం తపించే'
నీ ప్రేమ.

ఉత్తరం చదివాక సూర్యం సంతోషానికి అవధుల్లేవు, 'కలంతో జరిగిన ప్రేమ వివాహం!' అని పేపర్లో పడుతుంది. తానొక కొత్త సృష్టి చేయాలనుకున్నాడు. ప్రపంచంలోనే తమ వివాహం ఒక సవాల్‌గా నిలిచిపోతుంది. కట్నం లేకుండా జరిగిన పెళ్ళి 'ఆదర్శ పెళ్ళి'గా నిలిచిపోతుంది. తాము ఈ జనానికి ఆదర్శ పాత్రులమౌతాం!' అని రాత్రంతా కమ్మగా గడిపేశాడు.

రికార్డింగ్ పూర్తయాక బయటికి వస్తున్న సూర్యంకి నమస్కరించిందో ఆడరూపం కారులోంచి దిగుతూ. కొద్దిక్షణాల్లో ఆవిడని గుర్తుపట్టి 'హల్లో! ప్రేమా!' అన్నాడు. ప్రేమ సూర్యం కలిసి హోటల్ కెళ్ళారు. అక్కడ

నుంచి సరాసరిగా సూర్యం రూం కెళ్ళారు. చాలా మాట్లాడుకున్నారు. ఒకరిగురించి ఒకరు తెలుసుకొంటున్నారు.

మొదట్లో సూర్యం, సూర్యం సింప్లిసిటి చూసేసరికి ప్రేమ సగం చల్లబడింది. సూర్యం తన విషయాలూ, తన గాయాలూ చెబుతూన్న కొద్దీ ప్రేమకి సూర్యంమీద ప్రేమ తగ్గుతూ వచ్చింది. 'సూర్యంకి తల్లితండ్రు లెవరూ లేరుట! చదువుకోటానికిసైతం అవకాశాలు దొరకలేదట! ప్రేమకి తలతిరిగిపోయింది! ఆ స్థితిలో...సూర్యంకి గానం తప్ప ఏ చిన్న డిగ్రీ కూడా లేదని తెలిసేసరికి ప్రేమ మనసంతా మారింది. మనసులోనే చర్చించుకొంది. అందం ఉంటే ఏం లాభం? కులంకూడా ఉండాలిగా, మధుర కంఠం ఉంటే ఏం లాభం? డిగ్రీ కావాలిగా. యం.ఏ. చదివిన తను ఏ డిగ్రీలేని సూర్యాన్ని పెళ్ళాట్టమా! ఛి! ఛీ! అసహ్యం!' అనుకొంది. మనసు మార్చుకొని సూర్యం చెప్పేది సైతం వినకుండా కారెక్కింది ప్రేమ. సూర్యం కారుదగ్గరికి ఆదుర్దాగా వెళ్ళాడు! ప్రేమ వెళ్ళిపోతుంది! తనను పెళ్ళాడతానన్న ప్రేమ వెళ్ళిపోతుంది!' అనుకుంటూ 'ప్రేమా! నేచెప్పేది...' సూర్యం తత్రుపాటు పూర్తి కాకముందే 'ఛ! ఇంకానా...చెప్పింది చాలు! మన పెళ్ళి ఈ జన్మలో కాదుగదా వచ్చే జన్మలోనైనా జరగదు!' అంది ఛీత్కారంగా.

కారు కదిలింది, ప్రేమ వెళ్ళిపోయింది, ఎందుకు వెళ్ళిపోయిందో తెల్సుకోలేని అవివేకి కాదు, కానీ—నమ్మాడు, మోసపోయాడు, డిగ్రీలేని తనను ప్రేమ ఎలా పెళ్ళిచేసుకొం


Phone: Office: 22168 Resi.: 32518

Grams: "PALASIRAMA"

"SVF" ఎలెక్ట్రికల్ మోటారులు "SVF" సెంట్రిఫ్యూగల్ పంపులు.

ప్లైడ్ రీల్సు మరియు W-I స్ప్లిట్ పుల్లీస్



మీ వ్యవసాయానికి కావలసిన నీళ్ళను, అతి సులువుగా సరఫరా చేయగలదు.



: వివరములకు :

**Sri Venkatesa Foundry**
9-152, Patel Road,
COIMBATORE-641 009.

Sales Branch:
**Sri Venkatesa Foundry**
12-A, Thambu Chetty Street,
MADRAS-600 001.

# మానవత్వం మేల్కొంది



★

రచన : శ్రీ పరిణం రామాచంద్రమూర్తి

అర్థరాత్రి వేళ : ధరిత్రి గాఢ సుషుప్తిలో మునిగున్న వేళ. ధనమదాంధుల నాగరికత తెరతొలగి నిజ రూపం నగ్నంగా నర్తించు వేళ. దోమల సంగీతం విన్పించు వేళ. దోపిడి గాళ్ళకు దివ్య ముహూర్తమయిన వేళ. దరిద్ర నారాయణులకది శివరాత్రి వేళ.

అంతా అంధకారమయంగా ఉంది. చీకటి నల్లగా కాటుకలాగుంది. తారులాగుంది. నిశీధి జడలు విరియ బోసుకుని నర్తిస్తుంది భయంకరంగా, ఆకాశం శూన్యంగా ఉంది. నిర్భాగ్యుని మనసులో ఆశలాగ తారకలు మిణుకు మిణుకుమని మెరుస్తున్నాయి.

దూరంగా శ్మశానంలో, ప్రజలను అన్యాయంగా దోచిన సొమ్ములో వాటాలకై తగూలాడుకునే పెద్ద మనుషుల్లాగ చచ్చిన పీనుగులకై తగులాడుతూ నక్కలు అరుస్తున్నాయి.

ఆ నిశీధిలో, ఆ భయంకర వాతావరణంలో జగత్తంతా నిదురబోయింది నిద్రాదేవి బడిలో మత్తుగా.

చెట్టు నిదురబోయింది, పుట్ట నిదురబోయింది, బడి నిదురబోయింది, గుడి నిదురబోయింది. గుబురుగానున్న గూటిలో గువ్వ నిదురబోయింది, గుడిసెలో అవ్వ నిదురబోయింది, జడలో పువ్వు నిదురబోయింది, పశువులు నిదురపోయాయి, పలిటలు నిదురపోయాయి, ఆకాశం నిదురపోయింది, అవనియావత్తు నిదురపోయింది, కాని—

అతను నిదురపోలేదు. అందరినీ కరుణించిన నిద్రాదేవి అతన్ని కరుణించలేదు. ఎర్రగా చింతనిప్పుల్లాగ ఉన్న అతన్ని కళ్ళను చూసి జడుసుకుంది. రాత్రి మేలుకునేవారు ముగ్గురు. వారు—యోగి, భోగి, రోగి.

యోగి—తన సాదన కనువుగా ఉంటుందని, సాధన చేయటానికి మేల్కొంటాడు.

భోగి—తన విలాసాల్లో మునిగి నిద్రరాక మేల్కొంటాడు.

రోగి—రోగంతో, బాధతో నిద్రపట్టక మేల్కొంటాడు.

కాని అతను యోగి కాదు, భోగి అంతకన్నా కాదు, రోగి అసలే కాదు!

'మరవెరు ?'

అతను జోగి, అనబడే జోగులు.

---

టుంది? కులం లేని తన్ను ఎలా సహిస్తుంది?

అవును! నిజమే, ఈసమాజ వ్యవస్థే అంత! ఈ డబ్బు మనుషులే అంత! వీసమెత్తైనా మానవత్వ ముండదు!

'పెళ్ళికి డిగ్రీకి ఏం సంబంధం! ఆదర్శానికీ కులానికీ ఏం సంబంధం! ఈ మారని వ్యవస్థలో తను వొట్టి పిచ్చివాడు. మాటల్ని చూసి లొంగిపోయినాను' అని తిట్టుకున్నాడు. ఆ భావాన్నే నాల్గు రోజుల్తర్వాత పాటగా రేడియో ప్రసారం చేసింది. ఆ విషాదా వేశ గీతం వింటున్న ప్రేమ చలించిపోయింది.